:: “శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం” ::

:: రచన : శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు – 14.05.2022 ::

:: గానం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ::

**01.** పల్లవి : వేదములే నీ నివాసమట విమల నారసింహా ।
నాదప్రియా సకల లోకపతి నమో నమో నరసింహా ॥ ॥ వేదములే ॥

**02.** చరణం : ఘోరపాతక నిరుహరణ కుటిల దైత్యదమన ।
నారాయణ రమాధినాయక నగధర నరసింహా ।
నీ రూపము ఇంత అంతయని నిజము తెలియరాదు ।
~~ఈ~~ రీతి త్రివిక్రమాకృతి నేచితి నరసింహ ॥ ॥ వేదములే ॥

**03.** చరణం : గోవింద గుణగుణరహిత కోటి సూర్య తేజ ।
శ్రీవల్లభ పురాణపురుష శిఖనఖ నరసింహ ।
దేవా మిము బ్రహ్మాదులకును తెలియనలవికాదు ।
భావించగ ప్రహ్లాదు నెదుట పరగితి నరసింహ ॥ ॥ వేదములే ॥

**04.** చరణం : దాసపరికర సులభ తపన చంద్రనేత్ర ।
వాసవ సురముఖ మునిసేవిత వందిత నరసింహ ।
భాసురముగ శ్రీ వేంకటగిరిని పాయనిదైవమ వటుగాన ।
ఓసరకిపుడు ఏగితివిట్ల అహోబల నరసింహ ॥ ॥ వేదములే ॥

\- - -